క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో సర్పంచ్

పెద్దతిప్పసముద్రం : మండలంలోని బూర్లపల్లి జెడ్పీ హైస్కూల్‌లో మూడు నుంచి తొమ్మిదేళ్ల పాటు వివిధ సబ్జెక్టుల పాఠ్యాంశాలను బోధించిన ఆరుగురు ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బదిలీ అయిన హెచ్‌ఎం భాస్కర్, టీచర్లు పద్మజ, శిరీష, గంగాధర్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్‌లను స్థానిక సర్పంచ్ బుచ్చిగారి సుబ్బిరెడ్డి సన్మానించారు.కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, ఎంఈఓ–2 గౌస్‌పీర్, హెచ్‌ఎం బాల సంజీవ్ ఉన్నారు.

సచివాలయాల్లో మెరుగైన సేవలందించండి

నిమ్మనపల్లె : గ్రామసచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎల్‌డీఓ లక్ష్మీపతి అన్నారు. బుధవారం మండలంలోని రాచవేటివారిపల్లె, రెడ్డివారిపల్లె గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరుపట్టిక, మూమెంట్ రిజిస్టర్, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు, అనర్హుల జాబితా, పలు రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఫీవర్ సర్వే విషయంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులు యూడీఐడీ కార్డు పొందాలి



మాట్లాడుతున్న వయోవృద్ధుల సంక్షేమ అధికారి కృష్ణకిషోర్

మదనపల్లె సిటీ : ప్రత్యేక ప్రతిభావంతులు యూడీఐడీ కార్డులు పొందాలని జిల్లా వికలాంగుల,వయో వృద్ధుల సంక్షేమ అధికారి కృష్ణకిషోర్ అన్నారు. బుధవారం స్థానిక అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో సమావేశం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ యూడీఐడీ కార్డు, నిరామయ స్కీముల గురించి వివరించారు. వెలుగు సిబ్బంది రాధమ్మ నిరామయ స్కీము గురించి వివరించారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

లైబ్రరీల్లో అందుబాటులో పుస్తకాలు



మాట్లాడుతున్న లైబ్రేరియన్లు

మదనపల్లె సిటీ : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శాఖా లైబ్రరీలలో వివిధ రకాల పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని శాఖా గ్రంథాలయాధికారులు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో గ్రంథాలయాధికారులు వసంతకుమారి, చంద్రశేఖర్‌నాయక్, తులసీనాయక్, రమాపతి,రెడ్డిరాణిలు మాట్లాడారు. లైబ్రరీలో అనేక పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. చైర్మన్‌గా సైనారు మధుబాల పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రంథాలయాలు అభివృద్ధి చెందినట్లు చెప్పారు. సిబ్బంది కొరత, గ్రంథాలయాల మరమ్మతులు, స్థలాలు కేటాయింపు విషయాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటిపై ప్రత్యేక చొరవచూపుతున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం



గుర్రంకొండ మండలం మధ్యాహ్నం వారి పల్లెలో కొత్తగా వేసిన బోరు

గుర్రంకొండ : మండలంలోని సంగసముద్రం పంచాయతీ మధ్యాహ్నంవారి పల్లె గ్రామంలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలో వలీ దర్గాకు తాగునీటి సమస్య నెలకొంది. రెండు నెలల క్రితం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడి ప్రజలు మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ మంగళాంబలతో కలసి దర్గా వద్ద నెలకొన్న సమస్యను వారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన వారు కొత్తబోరు వేయిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలో బుధవారం దర్గా మాన్యం భూముల్లో కొత్తబోరు బావి తవ్వకం చేపట్టారు. ఇందులో నీరు పుష్కంగా పడింది. దీంతో ఎంపీ, ఎమ్మెల్యేలకు ముతవల్లీ, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి

మదనపల్లె : జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ భానుప్రసాద్ అధ్యక్షతన మదనపల్లె రూరల్ పరిధిలోని కొత్త ఇండ్లు, బొమ్మనచెరువు గ్రామసచివాలయం, మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల అధ్యక్షతన కురవంక వార్డు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వసేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులుంటే గుర్తించాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు, పెన్షన్ల కోసమే ఉద్యమాలు జరిగేవని.... అలాంటిది వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎలాంటి వివక్ష లేకుండా ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలు అర్హులందరికీ అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్‌కార్డు డివిజన్, హౌస్‌హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాల ధృవీకరణ పత్రాలు సర్వీస్‌ఫీజు లేకుండా ఉచితంగా అందిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో కుల,మత,వర్గ, పార్టీలకు అతీతంగా... లంచాలకు, వివక్షకు తావులేకుండా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌చాంద్, బొమ్మనచెరువు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కొత్తయిండ్లు సర్పంచ్ ఆసియాబేగం, ఎంపీటీసీ అమీరున్నీసా, వైఎస్సార్ సీపీ నాయకులు కరాటే ఇస్మాయిల్ పాల్గొన్నారు.



మదనపల్లె: కొత్త ఇండ్లులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, సర్పంచ్

పథకాన్నిసద్వినియోగం చేసుకోవాలి

పీలేరు : జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దొడ్డిపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎలాంటి రుసుములు చెల్లించకుండా 11 రకాల సేవలు ఉచితంగా పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో డీటీ సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ ఎస్.వి. చలపతి, నారే వెంకటరమణారెడ్డి, కంభం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో బి.కొత్తకోట టాప్



పీలేరు మండలంలో..

బి.కొత్తకోట : జగనన్న సురక్ష కార్యక్రమం అమలులో బి.కొత్తకోట నగర పంచాయతీకి కలెక్టర్ గిరీషా నుంచి ప్రశంసలు అందాయని మేనేజర్ రమాదేవి బుధవారం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని ఐదు సచివాలయాల పరిధిలో 1700 ధృవీకరణ పత్రాలను జారీచేసి, వాటిని ప్రజలకు అందించామన్నారు. 95 శాతం ఫలితాలు సాధించగా కలెక్టర్ ఈ మేరకు ప్రశంసించారని తెలిపారు.

ప్రజాసంక్షేమమే సీఎం లక్ష్యం

పెద్దతిప్పసముద్రం : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నారని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న,జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ అన్నారు. బుధవారం మండలంలోని టి.సదుం సచివాలయం ఎదుట జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ శారద, ఎంపీటీసీ జయలలిత సమక్షంలో ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హరి లబిద్దారులకు ధృవీకరణ పత్రాలను అందజేసారు.

రైతుబజారులో రాయితీతో కందిపప్పు, బియ్యం



రైతుబజారులో రాయితీ ధరల ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ

మదనపల్లె : నిత్యావసర ధరల పెరుగుదల నుంచి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుని రాయితీపై నిత్యావసరాలైన కందిపప్పు, బియ్యం అందిస్తోందని ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ అన్నారు. బుధవారం స్థానిక రైతుబజార్‌లో రాయితీ ధరలపై కందిపప్పు, బియ్యం అమ్మకపు ప్రత్యేక కేంద్రంను మార్కెట్‌కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. మదనపల్లెలో రైస్ మిల్లర్, పప్పుల వ్యాపారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతుబజారులో రాయితీపై నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు తక్కువ ధరలకు అమ్మకాలు జరపనున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో ఫైన్ వెరైటీ బీపీటీ బియ్యం ధర రూ.56 అయితే.. రాయితీ ధర్లపై రూ.48, స్టీమ్ రైస్ మార్కెట్‌ధర రూ.53 ఉంటే రాయితీ ధర్లపై రూ.46, దేశవాళి కందిపప్పు రూ.138కి రైతుబజారులోని ప్రత్యేక కేంద్రంలో విక్రయిస్తారన్నారు. అలాగే పట్టణంలోని అప్పారావువీధిలోనూ నాలుగు కేంద్రాలను అదనంగా ఏర్పాటుచేశామన్నారు. వీటిలోనూ ప్రజలు రాయితీధరలపై బియ్యం, కందిపప్పులను కొనుగోలు చేయవచ్చన్నారు. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి, సామాన్యులకు నిత్యావసర ధరలను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జి.వెంకటరమణ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, మాకం అశోక్‌కుమార్, గార్లచంద్రమౌళి, కౌన్సిలర్ ముబీనా, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్స్ మిట్టారెడ్డెన్న, బాబు, వంకాకిషోర్, జనరల్ మర్చంట్ అసోసియేషన్ రమేష్, మధు, ప్రభాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

పీలేరు : అభివృద్ధిని చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని యువ పారిశ్రామికవేత్త జి.వి. రాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు, రజకులకాలనీల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, నాయకులు రామయ్య, రమణ, ఆనంద్, ప్రదీప్, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, సహదేవరెడ్డి, మహేష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె : మండలంలో ఖాళీగా ఉన్న 3 గ్రామ వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ పేర్కొన్నారు. గుండ్లపల్లె సి–15 క్లస్టర్, దిగువపాళ్యం సి–16 క్లస్టర్ జనరల్ అభ్యర్థులకు, కన్నెమడుగు బీసీ–ఏ అభ్యర్థులకు రిజర్వేషన్ కేటాయించారన్నారు. రిజర్వేషన్ ప్రాతిపదికన అభ్యర్థులు ఈనెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 26,27న ఇంటర్వ్యూలు జరగుతాయన్నారు. ఎంపికైన వారికి 28న నియామకపత్రం అందజేస్తారన్నారు. 29,30వ తేదీల్లో శిక్షణ ఉంటుందన్నారు.

దుకాణాల తనిఖీ

పీలేరు రూరల్ : పీలేరు పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి రూ. 1.05 లక్షలు జరిమానా విధించారు. బుధవారం కడప లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రారెడ్డి పట్టణంలోని పలు జనరల్ స్టోర్స్, సూపర్‌మార్కెట్లు, బియ్యం, ఆయిల్ దుకాణాలు తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించారు. తూనికలు, కొలతలు సరి చూశారు. బియ్యం బస్తాలు తూకం తక్కువ ఉండడంతో 5 కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

మైనార్టీ గురుకులంతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

వాల్మీకిపురం : పట్టణంలోని తరిగొండ రోడ్డులో గల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో అభ్యసించే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. బుధవారం స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మంజుల సూచనల మేరకు ఉపాధ్యాయులు అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కృషితో 2003లో గురుకుల పాఠశాలను ప్రారంభించినట్లు, ఇక్కడ నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలోనే సీబీఎస్‌ఈ సెంట్రల్ సిలబస్ అమలులో ఉన్న తొలి మైనార్టీ గురుకుల పాఠశాలగా గుర్తింపు పొందిందన్నారు. ప్రస్తుతం 5వ తరగతిలో అడ్మిషన్లు నిర్వహించి, ఎలాంటి ఎంట్రెన్స్ టెస్ట్, రుసుములు లేకుండా ఉచితంగా అడ్మిషన్లు పొంది ఉచిత విద్య, వసతి, భోజన సదుపాయాలు, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల కోసం ప్రిన్సిపల్ మంజుల 9866559646 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, విశ్రాంత హెచ్‌ఎం జవాద్ హుస్సేన్ సాహెబ్, ఉపాధ్యాయులు జీలానీ, సయ్యద్ ఆజం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

పీలేరు : విద్యార్థులను ఆదుకోవడానికి దాతల సాయం అభినందనీయమని ఎంఈవో లోకేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన దాతలు రాము, చంద్రకళ విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. హెచ్‌ఎం సిద్ధప్ప, సీఆర్పీలు మురళీధర్‌రాజు, నాగరాజ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీఎం ఆర్‌సీ నిరంజన్ తదితరులు

మదనపల్లె సిటీ : ఆర్టీసీలో హయ్యర్ ఆప్షన్ పెన్షన్ స్కీము విధానం అమలు చేయడంతో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక టు డిపో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్టీసీ–2 డీఎం ఆర్‌సీ నిరంజన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్యోగులందరికి న్యాయం జరగాలని హయ్యర్ పెన్షన్ స్కీమ్ అమలు చేశారన్నారు. దీంతో సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసి ఎంతో మంది కార్మికులను ఆదుకున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. ఉద్యోగులందరూ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీ.ఐ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి

తంబళ్లపల్లె : మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా పండ్లు, పూలతోటలు పెంచుకునేందుకు రైతులను ప్రోత్సహించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ ఉపాధిహామీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. పంచాయతీల వారీగా ఉపాధిహామీ పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎక్కువ సంఖ్యలోకూలీలు పని చేసేలా మండల టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు చొరవ చూపాలన్నారు. ఏపీవో అంజనప్ప, ఉపాధి ఇంజనీరు రామన్నలు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనుస్సును విజయవంతం చేయాలి

కలికిరి : శిశువుల్లో వంద శాతం వ్యాధినిరోధకతను పెంచడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని డీపీఎంఒ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మండలంలోని మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలోని మహల్ కూరాకులపల్లిలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంపై ఇప్పటికే వైద్య సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణులకు అందని వ్యాధినిరోధక టీకాలు వేయాలన్నదే పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈ మహమ్మద్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పీ నాగవేణి, ఏఎన్‌ఎం చంద్రకళ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి



పీలేరు రూరల్: మాట్లాడుతున్న సీఐ మోహన్‌రెడ్డి

పీలేరురూరల్ : సమాజంలో అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పీలేరు, కలకడ సర్కిల్ పరిధిలో షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసిడ్ దాడుల పై ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. షాపుల యజమానులు బాగా తెలిసిన వారికి మాత్రమే యాసిడ్ విక్రయించాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా యాసిడ్ కావాలని కోరితే పోలీసులకు సమాచారం ఇవ్వలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకడ ఎస్ఐ తిప్పేస్వామి, షాపుల యజమానులు పాల్గొన్నారు.

అపరిచితులకు యాసిడ్ విక్రయించొద్దు

వాల్మీకిపురం : ప్రతి ఒక్కరూ యాసిడ్‌పై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగేశ్వరరావు అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని యాసిడ్ వినియోగదారులు, బంగారు పని చేసేవారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో యాసిడ్ దాడులు జరుగుతున్న దృష్ట్యా దీనిని తీసుకునే వ్యక్తి వివరాలు, చిరునామా, సెల్ నెంబరు, ఆధార్ కార్డు, ఐడి కార్డు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.అపరిచితులకు యాసిడ్ విక్రయించరాదన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్సై కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కలికిరి : యాసిడ్ వినియోగించే కెమిస్ట్రీ అధ్యాపకులు, బంగారు పనివారు అప్రమత్తంగా వ్యవహరించాలని వాల్మీకిపురం సీఐ సురేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలికిరి పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల కెమిస్ట్రీ అధ్యాపకులు, బంగారు పని వృత్తిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం అక్కడక్కడా యాసిడ్ దాడులు జరుగుతున్న నేపథ్యంలో అపరిచిత వ్యక్తులకు యాసిడ్ విక్రయించరాదన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బంగారు దుఖానదారులు అందరూ షాపుల వద్ద సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.రహీముల్లా, ఏఎస్ఐ మధుసూదనాచారి, పీసీలు పాల్గొన్నారు.

యాసిడ్ అమ్మకాలపై నియంత్రణ

నిమ్మనపల్లె : యాసిడ్ అమ్మకాలపై నియంత్రణ తెస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో యాసిడ్ విక్రయదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే యాసిడ్‌ను విక్రయించరాదన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వ నియమ,నిబంధనలు విక్రయదారులు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

సేవకు సలాం



ఎక్కడుంటే అక్కడికి వెళ్లి..



బెంగళూరువెళ్లి రెడ్డెప్పకు పింఛన్ ఇస్తున్న రాధ

బి.కొత్తకోట నగర పంచాయతీ ఆలేటివారిపల్లెకు చెందిన వలంటీర్ బి.రాధ పింఛన్లు అందించే విషయంలో లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి అందిస్తోంది. ప్రతినెలా ఒకటిన అందించే పింఛన్లు ఇచ్చేందుకు కొందరు లబ్ధిదారులు ఆస్పత్రుల్లో చికిత్సపొందుతూ, కొందరు పనుల నిమిత్తం వేరే ఊళ్లకు వెళుతుంటారు. వారిని గుర్తించి అక్కడికే వెళ్లి పింఛన్లు అందిస్తోంది బి.రాధ. అనారోగ్యానికి గురై బెంగళూరు ఆస్పత్రిలో చికిత్సపొందాక అక్కడే విశ్రాంతి తీసుకుంటున్న కాగితి రెడ్డెప్ప, ఆరోగ్యవరంలో చికిత్సపొందుతున్న బి.రమణప్పకు పింఛన్ అందించారు. గ్రామంలో ఓ వలంటీర్ లేకపోవడంతో కొంత కాలం పాటు ఆ విధులను కూడా నిర్వర్తించింది.

– బి.కొత్తకోట

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోంది



బెంగళూరు ఆస్పత్రిలో చికిత్సపొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నాకు 120 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన వలంటీర్ రాధ పింఛన్ అందించింది. సకాలంలో డబ్బు అందడం వల్ల కొంత భారం తగ్గింది. వలంటీర్ సేవలు గుర్తుంచుకునేలా ఉన్నాయి. ఏ సమస్య ఉన్నా వలంటీర్‌కు చెబుతుంటాం. తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తోంది.

– కాగితి రెడ్డెప్ప, ఆలేటివారిపల్లె

కుటుంబసభ్యుడిలా సేవలు..



లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న వలంటీర్ మున్వర్

మదనపల్లె పట్టణం కాలేజీ రోడ్డు పరిధిలో షేక్ మున్వర్ వలంటీర్‌గా సేవలందిస్తున్నాడు. కరోనా సమయంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఫించన్ పంపిణీ చేశాడు.కోవిడ్ సమయంలో లాక్‌డౌన్‌తో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ సమయంలో అందరి బాగోగులు చూశాడు. ప్రాణభయంతో జనమంతా ఇళ్లకే పరిమితమైన సమయంలో ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరుకులు అందించారు. అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇప్పించాడు. రేషన్‌కార్డులు లేని వారికి వన్‌డే రేషన్ కార్డులు ఇప్పించి అందరి మన్ననలు పొందాడు.

– మదనపల్లె సిటీ

ఎప్పటికి మరచిపోలేం



కరోనా సమయంలో వంలటీర్లు చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేం . ఒకటో తేదీ వస్తే చాలు తెల్లవారుజామునే వచ్చి ఫించన్ అందిస్తాడు. గతంలో ఫించన్ కోసం పోస్టాఫీసు దగ్గరకు వెళ్లి రాత్రికి వచ్చేవాళ్లం. ప్రభుత్వ పథకాలు గురించి అన్ని చెప్పి సేవలు అందిస్తున్నాడు.

– ఈశ్వరమ్మ, కాలేజీరోడ్డు, మదనపల్లె

నేనున్నాను అంటూ..



సుబ్బులమ్మకు వితంతు పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీరు సుమిత్ర

ఈ చిత్రంలో ఫించన్ అందజేస్తున్నది కేవీపల్లె మండలం సొరకాయలపేట పంచాయతీ వంకవడ్డిపలెలకు చెందిన గ్రామ వలంటీర్ సుమిత్ర. ఆమె గ్రామంలో చురుగ్గా ఉంటూ అర్హత ఉన్న వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్ ఇప్పించడానికి దగ్గరుండి దరఖాస్తు చేయించేది. అర్హత ఉన్నా పింఛన్ అందనివారికి కూడా కొత్త పింఛన్ మంజూరు చేయించింది. లబ్ధిదారుల కుటుంబంలో ఒక సభ్యురాలిలా మారిపోయింది. ప్రతి నెలా పింఛన్లు అందిస్తూ వారి దీవెనెలు పొందుతోంది.

–కేవీపల్లె

కన్నబిడ్డలా చూసుకుంటోంది..



నా భర్త నాలుగేళ్ల క్రితం మృతి చెందడంతో ఒంటరిగా బతుకుతున్నా. కూలి పనులు చేసుకుంటూ కాలం గడుపుతూ వితంతు పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా మంజూరు కాలేదు. ఇలాంటి సమయంలో గ్రామ వలంటీరుగా ఉన్న సుమిత్ర పట్టుదలతో పింఛన్ ఇప్పించింది నా ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు చెబుతోంది.కన్నబిడ్డలా చూసుకుంటోంది.

– సుబ్బులమ్మ, వంకవడ్డిపల్లి, కేవీపల్లె మండలం

ఈకేవైసీ తప్పనిసరి

గుర్రంకొండ : రైతులతో ఈకేవైసీ చేయించి పీఎం కిసాన్ రైతు భరోసా అందేలా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సీతమ్మ, ఎంపీడీవో వెంకటేశు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందిరమ్మకాలనీకి, జగనన్న లేఅవుట్‌కు మధ్యలో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని మామిడిమొక్కలు నాటుకున్నారని, వెంటనే వాటిని తొలగించి ఇళ్లులేనివారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్ అన్నారు. గుర్రంకొండ పట్టణంలో జగనన్న సురక్ష పథకం సర్వే సక్రమంగా నిర్వహించని వలంటీర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. పలు గ్రామాల్లో ఈకేవైసీ చేయించకపోవడంతో పీఎం కిసాన్, రైతు భరోసా నగదు రైతులకు అందడం లేదనే ఫిర్యాదులు తమకు వస్తున్నాయని ఎంపీడీవో అన్నారు. అన్ని సచివాలయాల సిబ్బందికి సూచనలిచ్చి ఈకేవైసీ రైతులందరి చేత చేయిస్తామని ఏవో రత్నమ్మ తెలిపారు. మర్రిపాడులోని ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ యాకూబ్ అన్నారు. మండలంలోని ఒక్కో సచివాలయంలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో అన్నారు. వెంటనే ఆయా గ్రామ సచివాలయల్లో పనులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేయించాలన్నారు. తహసీల్దార్ ఖాజాబీ మాట్లాడుతూ మండలంలో జగనన్న సురక్ష పథకం కింద 13625 ఇళ్లకు వలంటీర్లు 11246 ఇళ్ల సర్వే చేసినట్లు చెప్పారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవసరమైన 41197 సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశామన్నారు. నాలుగునెలలుగా పట్టణంలోని వందలాది రేషన్ కార్డులకు ఎండీయూ ఆపరేటర్ల నిర్లక్ష్యం కారణంగా రేషన్ సక్రమంగా అందలేదన్నారు. ఇందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. సమావేశంలో ఎంపీపీ సీతమ్మ, జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు కరుణాకర్, సరస్వతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎల్వీరమణ, చంద్రశేఖర్, అప్పల్ల, సర్పంచ్‌లు మస్తాన్‌రెడ్డి, రాధమ్మ, గోపాల్‌నాయుడు, ఎంపీటీసీలు బాబయ్య, సరస్వతి, గంగులమ్మ యాకూబ్‌లు పాల్గొన్నారు.

23న కురుబ సంఘం సమావేశం

మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ సంఘం అత్యవసర సమావేశం మదనపల్లెలోని రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 23 ఆదివారం జరుగుతుందని అధ్యక్షుడు జబ్బలశ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అత్యవసర సమావేశం జరుగుతుందన్నారు. ఇటీవల ఇతర జిల్లా కురుబ కులానికి చెందిన కొందరు రాష్ట్ర కమిటీపై నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించామన్నారు.